క్లుప్తంగా

నేటి నుంచి సమ్మర్ క్యాంప్

నకిరేకల్ : మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నుంచి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల హెచ్ఎం కనుకుంట్ల నవీన్‌రెడ్డి తెలిపారు. పై తరగతి విద్యపై విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు క్యాంప్ కొనసాగుతుందన్నారు.

దర్వేశిపురం ఆలయంలో డీఎస్పీ పూజలు



పూజలు నిర్వహిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

కనగల్: దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి స్వాగతం పలికిన శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సీఐలు కే.ఆదిరెడ్డి, రాఘవరావు, వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు పి.విష్ణుమూర్తి, రవి, సాయి ప్రసాద్, సైదులు, వన్‌టౌన్ ఏఎస్ఐ వెంకటయ్య పాల్గొన్నారు.

'గాంధీజీ'లో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చండూరు : పట్టణంలోని గాంధీజీ పాఠశాలలో హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీనివాస హాస్పిటల్స్ సంయుక్తంగా ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరంలో డయాబెటిస్, బోన్స్‌డెన్సిటీ టెస్టులను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను గాంధీజీ పాఠశాల, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తాలుకా కార్యదర్శి తేలుకుంట్ల శ్రీనివాసులు అభినందించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రదీప్, నరేందర్, గంగాధర్, నిషిత్, మారుతీరావు, సిబ్బంది సౌమ్య, వెంకట్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, సిబ్బంది, ముషారఫ్, పావని, మౌనిక, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఆంజనేయులు, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

మేడే వేడుకలను విజయవంతం చేయండి

చిట్యాల: మేడే వేడుకలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ కోరారు. చిట్యాలలో ఆదివారం జరిగిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏళ్ళ మారయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అవిశెట్టి శంకరయ్య, బొడ్డు బాబురావు, మోహన్‌రెడ్డి, తిరుపతి, నాగయ్య, యాదయ్య, శంకర్, స్వామి, చంద్రం, మోహన్‌రెడ్డి, అజీజ్, యాదయ్య, స్వామి పాల్గొన్నారు.

శ్రీరాములుకు నివాళి

నకిరేకల్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నేత చెరుకు శ్రీరాములు చిత్రపటానికి ఆదివారం మహిళా కమిషన్ సభ్యురాలు, చాకలి ఐలమ్మ ముని మనవరాలు చాకలి శ్వేత, ఐలమ్మ ముని మనవడు చాకలి సంపత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారివెంట చెరుకు సతీష్ తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

నల్లగొండ టౌన్: నల్లగొండ మండలం దైద వారిగూడెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకుడు దైద కృష్ణారెడ్డి నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్నారు. తిప్పర్తి మండలానికి చెందిన దిక్కుమల్ల నగేష్ ఊపిరితిత్తులు చెడిపోయి ఆక్సిజన్ పెట్టుకునే పరిస్థితి లేకపోవడంతో ఆదివారం నల్లగొండలో కృష్ణారెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా నూతనకల్ మండలానికి చెందిన పాషా సలీమా కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.

విద్యార్థికి ప్రశంసా పత్రం



ప్రశంసాపత్రం అందుకుంటున్న సాయిశ్రీవర్షిత్

మునుగోడు: ఇటీవల వెలువడిన వృత్తి విద్యా కోర్సు ఇంటర్ ఫలితాల్లో మునుగోడుకు చెందిన దుబ్బ సాయిశ్రీవర్షిత్ రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించాడు. మునుగోడుకు చెందిన దుబ్బ భాస్కర్–రాధ దంపతుల ముగ్గురు సంతానంలో ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సాయిశ్రీవర్షిత్. నార్కట్‌పల్లిలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలలో మెడికల్ ల్యాబోరేటరీ టెక్నీషియన్ వృత్తి విద్యా కోర్సులో సాయిశ్రీవర్షిత్ 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ నెల 26న హైదరాబాద్‌లోని తెలంగాణ టూరిజం ప్లాజాలో ప్రశంసాపత్రాలతోపాటు రూ.10వేల నగదును మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు ఆ శాఖ అధికారులు అందజేసి అభినందించారు.

డబ్బాలు పోయి షెడ్లు వచ్చే..

- ఎన్జీ కాలేజీ సమీపంలో డబ్బాల తొలగింపు
- వాటి స్థానంలో చిరువ్యాపారుల సౌకర్యార్థం షెడ్ల నిర్మాణం



ఎన్జీ కాలేజీ వద్ద నిర్మాణంలో ఉన్న షెడ్లు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని ఎన్జీ కాలేజీ ఎదురుగా చిరు వ్యాపారుల కోసం గతంలో ఏర్పాటు చేసిన డబ్బాల స్థానంలో షెడ్లను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణకు ముందు నుంచి ఎన్జీ కాలేజీ వద్ద కొందరు చిరు వ్యాపారులు పాకలు వేసుకుని, మరికొందరు తోపుడు బండ్ల మీద వ్యాపారం నిర్వహించుకున్న విషయం తెలిసిందే. రోడ్డు విస్తరణ సమయంలో అక్కడ ఉన్న పాకలను, తోపుడు బండ్లను మున్సిపల్ యంత్రాంగం తొలగించింది. చిరు వ్యాపారుల కోసం గత ప్రభుత్వ హయాంలో మోడల్ డబ్బాలు ఏర్పాటు చేసింది. వాటిని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. కానీ అధికారులు చిరు వ్యాపారులకు మోడల్ డబ్బాలు కేటాయించకుండా జాప్యం చేశారు. ఆ తరువాత ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ఎన్జీ కాలేజీ ఎదుట చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన మోడల్ డబ్బా (షెటర్‌తో కూడిన రేకుల డబ్బా)లను తొలగించి టౌన్ హాల్‌కు తరలించారు. ఇక్కడ తాజాగా చిరు వ్యాపారుల కోసం షెడ్లు (రేకుల పాక) వేసి వారికి కేటాయించాలని మున్సిపల్ యంత్రాంగం భావిస్తోంది. గతంలోనే షెడ్లు ఏర్పాటు చేయకుండా మోడల్ డబ్బాలు ఏర్పాటు చేయడం వల్ల మున్సిపాలిటీ నిధులు వృథా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

రూ.15 లక్షలతో 22 షెడ్లు..

ఎన్జీ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన మోడల్ డబ్బాల వల్ల పండ్లు పాడవుతాయని అక్కడి చిరు వ్యాపారులు గతంలోనే ఆందోళన వ్యక్తం చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దాంతో రూ.15 లక్షలు వెచ్చించి 22 షెడ్లు నిర్మాణం చేపడుతున్నారు. ఇక్కడ షెడ్లు ఏర్పాటు వల్ల చిరు వ్యాపారులకు ప్రయోజనం కలగనుందని అధికారులు చెబుతున్నారు.

వార్డుల్లోకి మోడల్ డబ్బాలు..

మున్సిపాలిటీలో ప్రతి వార్డుకు ఒక వార్డు ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఎన్జీ కాలేజీ దగ్గర నుంచి తొలగించిన మోడల్ డబ్బాలను మున్సిపాలిటీ కార్యకలాపాల కోసం వినియోగించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. వార్డుకు సంబంధించిన ప్రతి సమాచారం వార్డు ఆఫీసర్ దగ్గర ఉండనుంది. ఆస్తి పన్ను దగ్గరి నుంచి నల్లా బిల్లులు, ఇంటి అనుమతులు, వీధి లైట్లు, డ్రెయినేజీ కాల్వలు, పారిశుద్ధ్యం, నీటి సరఫరా తదితర వాటిని వార్డు ఆఫీసర్ల పర్యవేక్షణలో జరిగే అవకాశం ఉంది. ఇక్కడ తొలగించిన డబ్బాలను వార్డుల్లో ఏర్పాటుచేసి స్థానికులకు వార్డు ఆఫీసర్ అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

చిరు వ్యాపారుల కోసమే షెడ్లు

గాలి తగలకుండా డబ్బాలు ఉండడం వల్ల పండ్లు పాడవుతాయని చిరు వ్యాపారులు మా దృష్టికి తీసుకువచ్చారు. వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఎన్జీ కాలేజీ వద్ద షెడ్ల నిర్మాణం చేస్తున్నాం. మోడల్ డబ్బాలను వార్డులకు తరలించి అక్కడ వినియోగించాలని నిర్ణయించాం.

–సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

ఉగ్ర దాడిలో మృతులకు నివాళి



నల్లగొండ: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న రిటైర్డు పోలీస్ ఆఫీసర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

నల్లగొండ: కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలోని ఎన్జీ కాలేజీ వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గోలి లక్ష్మారెడి, గౌరవ అధ్యక్షుడు ఎం.డేవిడ్, ఎల్లేశం, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ హసన్ అలీ, కోశాధికారి భూపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్, పి.శంకరయ్య, సకిలం శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, శంకరయ్య, బి.కృష్ణయ్య, వి.వెంకటేశ్వర్‌రావు, గులాం అహ్మద్ ఖాజా యూసిఫుద్దీన్, బి సైదులు, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, డీటీ నాయక్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: జమ్ముకశ్మీర్‌లో టూరిస్టులను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూని గంగరాములు, సట్టు వెంకన్న, మేడబోయిన నర్సింహ, జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి అంజయ్య, బోడ నర్సింహ, మండల అధ్యక్షుడు రాచమల్ల గిరిబాబు, పొయిలపాక ఎట్టయ్య, వడ్లకొండ నగేశ్, జేరిపోతుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారంలో..

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



నకిరేకల్ : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో పార్టీ జెండాను చిరుమర్తి ఎగురవేసి మాట్లాడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నలగాటి ప్రసన్నరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను జరుపుకున్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, యల్లపురెడ్డి సైదిరెడ్డి, ముత్తయ్య, ఊట్కూరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి: బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో తండు సైదులుగౌడ్, నరసింహగౌడ్, నాగేశ్వరరావు, కందుల లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

కనగల్ : వరంగల్ బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలవ్యాప్తంగా ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆ పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరీంపాష, పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, రైతు సంఘం మండలాధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కట్టంగూర్‌లో బీఆర్ఎస్ జెండాను మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్ ఎగురవేశారు. కార్యక్రమంలో వడ్డె సైదిరెడ్డి, పెద్ది బాలనర్సింహ, గడుసు కోటిరెడ్డి, పోగుల నర్సింహ, రెడ్డిపల్లి మనోహర్, పనస సైదులు, సుధాకర్, గుర్రం సైదులు, వెంకన్న, నర్సింహ తదితరులున్నారు.

మర్రిగూడ: బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు తరలి వెళ్లారు.

కేతేపల్లి: వరంగల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆపార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

శాలిగౌరారం: బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం మండలంలో ఘనంగా జరిగింది. అనంతరం వరంగల్ సభకు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి చాడ హరీష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్: పట్టణంలోని అన్ని వార్డుల శాఖ మహాసభలు, మండల మహాసభలు నిర్వహించుకుని ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పానగల్ ఉదయ సముద్రం సామర్థ్యం పెంచాలని భవిష్యత్‌లో తాగునీటి కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులందరికీ రుణం ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికి అందజేయాలన్నారు. మేడే వాడవాడలా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ముండ్ల ముత్యాలు, ఎస్.కె.మదార్, వి.లెనిన్, గాదెపాక రమేష్, పాండరి, శివరాత్రి వీరయ్య, సుజాత, మొండికత్తి కౌసల్యానాయక్, విజయ తదితరులు పాల్గొన్నారు.

20న సార్వత్రిక సమ్మె

నల్లగొండ టౌన్: ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు మే 20 చేపట్టనున్న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో కందుల నరసింహ, యం.చంద్రమౌళి, కె.శ్యాంసుందర్, యం నర్సింహయ్య, సీహెచ్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సాయి మందిర వార్షికోత్సవం



నకిరేకల్‌లోని ఐశ్వర్యసాయి మందిరం



ఆలయంలో కొలువుదీరిన సాయినాథుడు

నకిరేకల్ : పట్టణంలోని ఐశ్వర్యసాయి మందిరం 18వ వార్షికోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ వేడుకలు రెండు రోజులపాటు వైభవంగా జరగనున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ట్రస్ట్ సభ్యులు చలువ పందిళ్లు కూడా ఏర్పాటు చేశారు. హైదరాబాద్–విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారి వెంట రూ.7 కోట్లతో దాతల సహకారంతో సాయి మందిరం, కల్యాణ మండపాలను నిర్మించారు. జిల్లా ప్రజలే కాకుండా వివిధ జిల్లాల భక్తులు, పరిసర ప్రాంతవాసులు ఈ ఆలయాన్ని సందర్శిస్తున్నారు. ఈ ఆలయంలో 2007 ఏప్రిల్ 30వ తేదీన శ్రీ రమణానంద మహర్షి చేతుల మీదుగా సాయి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇక్కడ సాయి నాథుడిని ఐశ్వర్య సాయిగా భక్తులు పిలుస్తుంటారు. ఆలయం పక్కనే షిర్డీసాయి కల్యాణ మండపాన్ని నిర్మించారు.

రెండు రోజులపాటు వార్షికోత్సవాలు

సాయిబాబా మందిర 18వ వార్షికోత్సవం, శ్రీ జ్ఞాన సరస్వతీదేవి దశమ వార్షికోత్సవం 29, 30 తేదీల్లో జరగనున్నాయి. 29న ఉదయం 5.15 గంటలకు కాగడా హారతి, 6 గంటలకు శ్రీమహాగణాధిపతి పూజ, మండపారాధన, 30న శ్రీ సాయి నాథుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. రాత్రి 7గంటలకు శ్రీ సాయినాథుడి ఊరేగింపు జరుగుతాయని ఆలయ ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్ల, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ తెలిపారు.

వెలిమినేడులో నిలిచిన ధాన్యం కొనుగోళ్లు



కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఎగుమతులు జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రానికి ఆరు రోజులుగా లారీలు రాక ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. ధాన్యం రాశులు వర్షాలకు తడకుండా ఉండేందుకుగాను కిరాయిలకు పట్టాలను తీసుకురావడంతోపాటు కొనుగోలు కేంద్రం వద్దనే రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారు. లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ అధికారులను కోరుతున్నారు.

వాల్‌పోస్టర్ విడుదల



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న నిర్వాహకులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం మే 15వ తేదీన నిర్వహించనున్నట్లు పంచాంగ కర్త బేతోజు సత్యనారాయణ, దేవస్థాన వ్యవస్థాపకుడు పెందోట సోమయ్య తెలిపారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవ వాల్ పోస్టర్‌ను వారు విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బ్రహ్మచారి, వైస్ చైర్మన్ గుంటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి గడువు సత్యనారాయణ, జెర్రిపోతుల భరత్, దూదిమెట్ల సత్తయ్య, తచ్చంగౌడ్, వేముల నర్సింహ, బాణాల భాస్కర్‌రెడ్డి, అర్చకులు ఉత్తరపల్లి అనంతచార్యులు, పగిడిమర్రి వెంకటాచారి, నరేంద్రబాబు పాల్గొన్నారు.

సీసీ రోడ్లతో గ్రామాలకు మహర్దశ !

- ఉపాధి హామీ నిధులతో అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణం
- జిల్లాలో ముందు వరుసలో తిప్పర్తి మండలం



రామలింగాలగూడెంలో నిర్మించిన సీసీ రోడ్డు

తిప్పర్తి : ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లతో గ్రామాలకు మహర్దశ పట్టనుంది. ఇన్నాళ్లు గతుకుల రోడ్లపై నడిచిన ప్రజలు గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తిప్పర్తి మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.కోటి 20 లక్షలతో 23 సీసీ రోడ్లను ఏర్పాటు చేశారు.

నిధులు ఇలా..

తిప్పర్తి గ్రామంలో రూ.25 లక్షలు, రామలింగాలగూడెంలో రూ.10 లక్షలు, ఇండ్లూరులో రూ.3 లక్షలు, మామిడాలలో రూ.3 లక్షలు, రాజుపేటలో రూ.3 లక్షలు, సర్వారంలో రూ.15 లక్షలు, యాపలగూడెంలో రూ.5 లక్షలు, సోమోరిగూడెంలో రూ.8 లక్షలు, జొన్నగడ్డలగూడెంలో రూ.5 లక్షలు, జంగారెడ్డిగూడెంలో రూ.5 లక్షలు గడ్డికొండారంలో రూ.5 లక్షలు, తానేదార్‌పల్లిలో రూ.5 లక్షలు, అంతయ్యగూడెంలో రూ.5లక్షలు, ఆరేగూడెం గ్రామంలో రూ.5 లక్షలు, గోదావరిగూడెంలో రూ.5 లక్షలు, మర్రిగూడెం గ్రామంలో రూ.5 లక్షలు, సిలార్ మియాగూడెం గ్రామంలో రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మించారు.

రామలింగాలగూడెం పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి..

తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెం పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఉపాధిహామీ పథకం ద్వారా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో వారి కష్టాలు తొలిగాయి. దీంతోపాటు తిప్పర్తి మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాల, ఉన్నత పాఠశాలలో సీసీ రోడ్లు నిర్మించారు.

సకాలంలో పనులు పూర్తి చేసిన మండలంగా తిప్పర్తి

ఉపాధిహామీ పథకం ద్వారా రూ.కోటి 20 లక్షలతో సీసీ రోడ్ల పనులను జిల్లాలో సకాలంలో పూర్తి చేసిన మండలంగా తిప్పర్తి నిలిచింది. మంజూరైన పనులన్నీ మార్చి 31వరకు పూర్తి చేయాల్సి ఉండగా మార్చి 20లోపు పూర్తి చేశారు. ప్రస్తుతం ఒక్క పని కూడా పెండింగ్‌లో లేదు.

సమస్య పరిష్కారం అయ్యింది



రామలింగాలగూడెం గ్రామంలోకి వెళ్లడానికి రోడ్డులేక ఇబ్బంది పడ్డాం. ఉపాధిహామీ పథకం ద్వారా రూ.పది లక్షలు మంజూరు కావడంతో పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఊరి వరకు సీసీ రోడ్డు వేశారు. దీంతో మా గ్రామ సమస్య పరిష్కారం అయ్యింది.

–ముత్తినేని శ్యాంసుందర్, మాజీ ఎంపీటీసీ

సకాలంలో పూర్తి చేశాం

తిప్పర్తి మండలంలో ఉపాధి హామీ పథకంలో రూ.కోటి 20 లక్షల నిధులతో 23 పనులను సకాలంలో పూర్తి చేశాం. సీసీ రోడ్డు పనులు పూర్తి చేయడంతో జిల్లాలోనే తిప్పర్తి మండలం ప్రథమ స్థానంలో నిలిచింది.

–శ్రీనివాస్, పీఆర్ ఏఈ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నల్లగొండ టూటౌన్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



కనగల్ : ఆలయ సన్నిధిలో పూర్వ విద్యార్థులు

నల్లగొండ: జిల్లా డైట్ కళాశాలలో 2007–2009 విద్యా సంవత్సరంలో ఛాత్రోపాధ్యాయులుగా శిక్షణ పొందిన 94 మంది విద్యార్థులు ఆదివారం నల్లగొండలోని ఓ హోటల్లో ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. అప్పటి ఛాత్రోపాధ్యాయుల్లో 2008 డీఎస్సీలో 75 మంది ఉద్యోగం పొందారు. ఆ తర్వాత మిగిలినవారు 2012 డీఎస్సీలో ఉద్యోగం సాధించడం విశేషం.

నల్లగొండ టూటౌన్: నల్లగొండలోని గీతా విజ్ఞాన ఉన్నత పాఠశాలలో 1993–94 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, అహల్య, గిరిజ, నాగేశ్వరరావు, ఉషారాణి, ఝాన్సి, ఆంజనేయులు, సృజన, సంధ్య, రామచంద్రమూర్తి, నాగలక్ష్మి, జయశ్రీ, సజీత, సునీత, సతీష్, రవిశంకర్, గంగాధర్, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, క్రాంతి, నయీముద్దీన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని చర్లగౌరారం ఉన్నత పాఠశాలలో 1999–2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను దర్వేశిపురం ఆలయ సన్నిధిలో చేసుకున్నారు. పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు తెచ్చుకుని ఆనందంగా గడిపారు. సామూహిక భోజనాలు చేసి మరోసారి కలుద్దామని నిర్ణయించుకుని ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. అంతకుముందు పూర్వ విద్యార్థులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చెరుకుపల్లి రవి, కే.చంద్రశేఖర్, రాయల శేఖర్, నకిరేకంటి శ్రీశైలం, బండ్ల రమేష్, విష్ణు, శ్రీధర్, శంకర్, సతీష్, నాగేష్, ప్రవీణ, కోమటిరెడ్డి నాగమణి, జానకి, జ్యోతి, ధనలక్ష్మీ, రాజీయ, రాణి, రజిత, సైదమ్మ, రాణి పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి ఉన్నత పాఠశాలలో 2003–04 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం స్థానికంగా ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన ప్రధానోపాధ్యాయుడు బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, పడాల అంతయ్య, సుబ్రహ్మణ్యశర్మ, శశిధర్ రెడ్డి, సత్యనారాయణ, అంజయ్య, సోమయ్య, మొహినుద్దీన్, వెంకన్న, అరుణలను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కల్లూరి మల్లేష్, చెవుగాని సుధాకర్, కందుకూరి రాజేంద్రప్రసాద్, యంపల్ల ప్రవీణ్‌రెడ్డి, నీలగిరి వెంకన్న, పడాల శ్రీనివాస్, కాగితాల నాగరాజు, ప్రమోదిని, స్వాతి పాల్గొన్నారు.



శాలిగౌరారం: నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



నల్లగొండ: సమ్మేళనంలో పాల్గొన్న డైట్ పూర్వ విద్యార్థులు

ఆదమరిస్తే ఇక అంతే సంగతులు !

మునుగోడు: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న బట్లకాల్వ రోడ్డుపై రాకపోకలు జరిపే వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా ఇక అంతే సంగతులు. మునుగోడు–నల్లగొండ ప్రధాన రహదారి నుంచి బట్లకాల్వ మీదుగా దుబ్బకాల్వ, కొరటికల్‌కు వెళ్లే రోడ్డు మధ్యలో కల్వర్టు గూన పగిలిపోయి పెద్ద రంధ్రం ఏర్పడింది. కానీ దానికి మరమ్మతులు చేసే నాథులు కరువయ్యారు. కనీసం అది ప్రమాదకరంగా ఉందని హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ రోడ్డు వెంట కొత్తగా రాకపోకలు జరిపే వాహనదారులు ప్రమాదానికి గురై గాయాలపాలవుతున్నారు. నిత్యం ఆ రోడ్డు వెంట రాకపోకలు జరిపే వాహనదారులు మాత్రం అక్కడికి రాగానే జాగ్రతగా ఆ గుంతను పరిశీలించి వెళ్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డుపై పడిన గుంతను పూడ్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న గుంత